# సంక్షేమంలో టాప్.. అభివృద్ధిలో ఆదర్శం

- సీఎం కేసీఆర్ పాలనలో కర్ఫ్యూలులేని నగరం.. కరువులేని రాష్ట్రం
- కారు గుర్తుకు ఓటేసి మరోసారి ఆశీర్వదించండి
- మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి

హరిపురి కాలనీ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

ఆర్కేపురం, అక్టోబర్ 20 : సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో సురక్షిత పాలన సాగుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. ఆర్కేపురం డివిజన్ హరిపురి కాలనీ సంక్షేమ సంఘం భవనంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గంలోని చాలా సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. సాధించిన రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ ఎంతో తపన పడుతూ అభివృద్ధే విజన్‌గా ముందుకు తీసుకెళ్తున్నాడని చెప్పారు. అవసరం ఉన్న కాలనీలో రీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేయడంతో పాటు పోటీ పరీక్షలకు అవసరం ఉన్న పుస్తకాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రూ.4కోట్లతో నియోజకవర్గంలో పెద్ద గ్రంథాలయం ఏర్పాటు చేశామన్నారు. 2014 ముందు విద్యుత్ సమస్యలు, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో 24గంటల విద్యుత్ అందిస్తున్నామన్నారు. పరిపాలన దక్షత తాగునీరు అందిస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడుతున్నామని చెప్పారు. కోట్లాది రూపాయలతో మహేశ్వరం నియోజకవర్గంలో పెట్టుబడులు వస్తున్నాయని, ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. గతంలో ఎల్బీనగర్ ప్రాంతం ఏట్లుడెనో, ఇప్పుడు ఎలా మారిందో గమనించాలని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చొరవతో కోట్లాది రూపాయల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని సమస్యలులేని నియోజకవర్గంగా తీర్చిదిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ వైస్మన్ శ్రీధర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్, యూత్‌వింగ్ మాజీ అధ్యక్షుడు శ్యామ్ గుప్తా, నాయకులు న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, మారోజు రామాచారి, గోడుగు శ్రీనివాస్, దుబ్బాక శేఖర్, సిద్దగోని వెంకటేశ్‌గౌడ్, వల్లూరి రమేశ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు లిక్క ఊర్మిళారెడ్డి, గోడుగు శ్రీనివాస్, అనురాధ, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంకటేశ్‌గుప్తా, కృష్ణమూర్తి, సుకన్య, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, మారం సుజాతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి వస్తున్న మంత్రికి పూలతో స్వాగతం పలుకుతున్న కాలనీ మహిళలు

## బీఆర్ఎస్‌కు జై కొట్టిన యువకులు.. ఆహ్వానించిన మంత్రి

మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన సార్లరావుల పల్లి తండాకు చెందిన యువకులు

కందుకూరు, అక్టోబర్ 20 : కందుకూరు మండల పరిధిలోని సార్లరావుల పల్లి తండాకు చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సర్పంచ్ రజిత ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కండువాలు కప్పి యువకులను పార్టీలోకి ఆహ్వానించారు. మొదటిసారి ఓటు హక్కు వచ్చిన యువకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికే ఓటు వేస్తామని తేల్చిచెప్పారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ఓటు హక్కు వచ్చిన యువకులు స్వయంగా తనకు ఓటు వేస్తామని చెప్పడం సంతోషకరమని తెలిపారు. తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. అభివృద్ధి చేశామని.. ఓటు అడిగే హక్కు తమకే ఉందని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్‌నాయక్, బాలు, గోపాల్, శ్రీరామ్, పార్టీలో అశోక్, శ్రీనివాస్ తదితర 20మంది యువకులు చేరారు.